పర్యావరణ అంశాలు

1. మన దేశంలో అటవీ భూముల విస్తీర్ణం _____ శాతం.
2. ప్రపంచ జనాభా _____ కోట్లు దాటింది.
3. _____ప్రకృతి వనరులకు పుట్టిళ్లు.
4. గాలిలో _____ వాయువు పెరిగితే భూమి వేడెక్కుతుంది.
5. పునరుత్పత్తి చెందని వనరులకు ఉదాహరణలు _____.
6. పునరుత్పత్తి చెందని వనరులను_____ అంటారు.
7. ఎంత ఉపయోగించినా తరగని వనరులను _____ అంటారు.
8. గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ గురించి చెప్పిన ఫ్రెంచ్ శాస్త్రజ్ఞుడు_____.
9. కార్బన్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్‌లు, క్లోరోఫ్లోరోకార్బన్‌లు, హైడ్రోకార్బన్‌లను _____ అంటారు.
10. శిలాజ ఇంధనాన్ని మండిస్తే_____వాయువు విడుదలవుతుంది.
11. విపరీత రసాయనిక ఎరువులు వాడటం వల్ల _____వాయువులు గాలిలో కలుస్తాయి.
12. భూమిపై వ్యాపించి ఉన్న గాలి పొరను _____ అంటారు.
13. ట్రోపో ఆవరణం భూమిపై _____కి.మీ. ఎత్తు వరకు వ్యాపించి ఉంది.
14. _____భూమిపై 45 కి.మీ. ఎత్తు వరకు వ్యాపించి ఉంది.
15. _____భూమిపై 80 కి.మీ. ఎత్తు వరకు వ్యాపించి ఉంది.
16. _____ భూమిపై 400 కి.మీ .ఎత్తు వరకు వ్యాపించి ఉంది.
17. ఓజోన్ సంకేతం_____.
18. ఓజోన్_____రంగులో ఉంటుంది.
19. _____జీవావరణానికి రక్షణ కవచంలా పని చేస్తుంది.
20. ఓజోన్ పొర సూర్యుని నుంచి వెలువడే ప్రమాదకరమైన _____కిరణాలను భూమికి చేరనీయదు.
21. ఓజోన్ పొరని పలుచన చేసేవి_____.
22. 1872లో _____ ఆమ్ల వర్షం గురించి చెప్పాడు.
23. ఆమ్ల వర్షంలో వర్షపు నీటి pH విలువ _____ నుంచి _____ వరకు ఉంటుంది.
24. సముద్రాల్లో అగ్ని పర్వతాలు బద్ధలైనప్పుడు సముద్రంలో ఏర్పడే అతి పెద్ద అలలను _____ అంటారు.
25. సునామీలో సముద్రపు అలలు గంటకు _____ కి.మీ. వేగంతో ప్రయాణం చేస్తాయి.
26. ఉష్ణ ప్రవాహం దిశలో మార్పులు రావడం వల్ల వాతావరణంలో ఏర్పడే వేడిని _____ అంటారు.
27. శిలావిగ్రహాలు_____ వల్ల పాడైపోతాయి.

జవాబులు

1. 19; 2. 600; 3. సముద్రాలు; 4. కార్బన్ డై ఆక్సైడ్; 5. బొగ్గు, పెట్రోలియం, సహజవాయువు; 6. సంప్ర దాయ ఇంధన వనరులు; 7. సంప్రదాయేతర ఇంధన వనరులు; 8. జీన్ బ్యాప్టిస్ట్ ఫోరియర్; 9. గ్రీన్ హౌస్ గ్యాసెస్/ భూమిని వేడెక్కించే వాయువులు; 10. కార్బన్ డైఆక్సైడ్; 11. క్లోరోఫ్లోరో కార్బన్‌లు, మిథేన్ 12. వాతావరణం; 13. 12; 14. స్ట్రాటో ఆవరణం; 15. మీసో ఆవరణం; 16. ఉష్ణావరణం; 17. O_3; 18. లేత నీలి; 19. ఓజోన్ పొర; 20. అతి నీలలోహిత; 21. క్లోరో ఫ్లోరో కార్బన్లు; 22. రాబర్ట్ ఎంజిస్; 23. 1.5, 5.0; 24. సునామీ; 25. 500; 26. ఎల్‌నినో; 27. ఆమ్ల వర్షాలు.